

గంగాధర: కాసారంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



గంగాధర: మండల కేంద్రంలో ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

# గడప గడపకూ బీఆర్ఎస్ శ్రేణుల ప్రచారం

- సుంకె రవిశంకర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి

గంగాధర, నవంబర్ 26: మండలంలోని ఆయా గ్రామాల్లో బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌కు మద్దతుగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆదివారం ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, బీఆర్ఎస్ మ్యానిఫెస్టో అంశాలను ప్రజలకు వివరిస్తూ ఓటు అభ్యర్థించారు. కారు గుర్తుకు ఓటు వేసి సుంకె రవిశంకర్‌ను గెలిపించాలని కోరారు. చొప్పదండి నియోజకవర్గ అభివృద్ధికి సుంకె రవిశంకర్ అహర్నిశలు కృషి చేసినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే మళ్లీ కరెంటు ఉండదని, గతంలో ప్రజలు అనుభవించిన కష్టాలు మళ్లీ చుట్టు ముడుతాయని ప్రజలకు వివరించారు. కాంగ్రెస్, బీజేపీలకు ఓటు వేస్తే తెలంగాణ మళ్లీ 20 ఏండ్లు వెనక్కి వెళ్తుందని పేర్కొన్నారు. ప్రచారంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



గంగాధర: ర్యాలపల్లిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



గంగాధర: ఉప్పరమల్యాలలో..



ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న ఎన్‌సీసీ అధికారులు, కెడెట్లు



కెడెట్‌కు బహుమతి అందజేస్తున్న జిల్లా సైన్స్ అధికారి చాడ జయపాల్ రెడ్డి

# ఘనంగా ఎన్‌సీసీ ఆవిర్భావ దినోత్సవం

హౌసింగ్‌బోర్డుకాలనీ, నవంబర్ 26: జిల్లా కేంద్రంలోని వివేకానంద డిగ్రీ, పీజీ కళాశాలలో ఆదివారం ఎన్‌సీసీ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రిన్సిపాల్ డాక్టర్ సీహెచ్ శ్రీనివాస్ హాజరై మాట్లాడారు. ఎన్‌సీసీ కెడెట్లు దేశభక్తిని పెంపొందించుకోవాలని, సామాజిక సేవను అలవర్చుకోవాలని సూచించారు. జాతీయ సమైక్యతకు పాటుపడాలని, క్రమశిక్షణతో మెలిగి, చదువులో రాణిస్తూ, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎన్‌సీసీ కెడెట్లు చేసిన విన్యాసాలు ఆకట్టుకున్నాయి. అనంతరం ప్రిన్సిపాల్‌ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్‌వో కెప్టెన్ కే కిరణ్‌జ్యోతి, ఏసీవో సంపత్‌కుమార్, ఏవో శ్రావణ్‌కుమార్, రామేశ్వర్‌రావు, అధ్యాపకులు, సిబ్బంది, ఎన్‌సీసీ కెడెట్లు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

హౌసింగ్‌బోర్డుకాలనీ, నవంబర్ 26: జిల్లా కేంద్రంలోని ధన్గర్‌వాడీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎన్‌సీసీ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా జిల్లా సైన్స్ అధికారి చాడ జయపాల్ రెడ్డి, ఎన్‌సీసీ అధికారి రాజేశ్ హాజరై మాట్లాడారు. ఎన్‌సీసీ ద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణ, దేశభక్తి పెంపొందుతుందని తెలిపారు. కెడెట్లు అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి, ప్రతిభ చూపిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. స్థానిక కార్ఖానగడ్డ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఎన్‌సీసీ కెడెట్లు ప్రభుత్వ దివ్యాంగుల వృద్ధాశ్రమంలో పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు గొట్టె ప్రమోద, భారతి ఎన్‌సీసీ అధికారి టీ త్రివేణి, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# గంగుల కమలాకర్‌కు గౌడ సంఘం మద్దతు



కరీంనగర్ రూరల్: గంగుల కమలాకర్ మద్దతుగా తీర్మానం చేస్తున్న నగునూర్ గౌడ సంఘం నాయకులు

కరీంనగర్ రూరల్, నవంబర్ 26: కరీంనగర్ రూరల్ మండలం నగునూర్‌లో గౌడ సంఘం సభ్యులు ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి గంగుల కమలాకర్‌కు మద్దతు తెలుపుతూ ఆయన సోదరుడు గంగుల సుధాకర్ సమక్షంలో తీర్మానం చేశారు. గంగుల కమలాకర్ గెలుపునకు గౌడ సంఘం కృషి చేస్తుందని తెలుపుతు తీర్మాణం చేశారు. తీర్మాణం పత్రం గంగుల కమలాకర్ సొదరుడు గంగుల సుధాకర్‌కు అప్పగించారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉప్పుల శ్రీధర్, సింగిల్ విండో డైరెక్టర్, సాయిల మహేందర్,మండల మైనార్టీ అధ్యక్షుడు నెక్ పాషా, నగునూర్ గ్రామ గౌడ సంఘం అధ్యక్షుడు బండిపెల్లి విక్రమ్ గౌడ్, ఉపాధ్యక్షుడు బత్తిని దిలీప్‌గౌడ్, కోశాధికారి బత్తిని అశోక్ గౌడ్, గౌరవ అధ్యక్షుడు తాళ్లపల్లి లక్ష్మణ్‌గౌడ్, బత్తిని అంజయ్య గౌడ్, సినియర్ బిఆర్ఎస్ నాయకుడు బత్తిని రాజాగౌడ్, గ్రామ గౌడ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మార్పీఎస్ నాయకుల మద్దతు

తెలంగాణచౌక్, నవంబర్ 26: వర్గీకరణ పేరుతో కేంద్ర ప్రభుత్వం మాదిగలను మరోసారి మోసం చేస్తున్నదని ఎమ్మార్పీఎస్ అనుబంధ మాదిగ స్టూడెంట్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు మాతంగి రమేశ్, ఎమ్మార్పీస్ జిల్లా అధ్యక్షుడు గాలిపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. నగరంలోని మంత్రి నివాసంలో ఆదివారం జిల్లా కమిటీ సభ్యులతో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మంత్రి గంగుల కమలాకర్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. గంగుల కమలాకర్‌కు మద్దతుగా ప్రచారం చేస్తామని తెలిపారు. నాయకులు గడ్డం కొమురక్క, ఆంజనేయులు, స్వప్న, గణేశ్, బాలకృష్ణ కార్యకర్తలు పాల్గొన్నారు.

## డ్రోన్, స్కై బెలూన్ వినియోగంపై నిషేధాజ్ఞలు

రాంనగర్, నవంబర్ 26: కరీంనగర్‌కు సోమవారం ప్రధాని నరేంద్ర మోదీ వస్తున్న నేపథ్యంలో భద్రత కారణాల దృష్ట్యా పారాగ్లైడర్స్, రిమోట్ కంట్రోల్ డ్రోన్స్, రిమోట్ కంట్రోల్ మైక్రోలైట్ ఏయిర్ క్రాఫ్ట్‌లు స్థానిక ఎస్ఆర్ఆర్ డిగ్రీ కాలేజ్ గ్రౌండ్ నుంచి 12 కిలోమీటర్ల పరిధి వరకు, స్కై ఎయిర్ బెలూన్లు కిలోమీటర్ పరిధి వరకు వినియోగాన్ని నిషేధించినట్లు కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మహంతి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నిషేధాజ్ఞలు సోమవారం ఉదయం 6 గంటల నుంచి మంగళవారం ఉదయం 6 గంటల వరకు అమల్లో ఉంటాయని పేర్కొన్నారు.

## ఎన్నికల ప్రక్రియ నిర్వహణకు సంసిద్ధంగా ఉండాలి

రాంనగర్, నవంబర్ 26: కరీంనగర్ కమిషనరేట్ కేంద్రంలోని జాన్ విల్సాన్ ఓపెన్ ఎయిర్ థియేటర్ హాల్‌లో పోలీస్ కమిషనర్ అభిషేక్ మహంతి ఆదివారం స్పెషల్ యాక్షన్ టీమ్‌లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, రాబోయే మూడు రోజులు ఎన్నికల ప్రక్రియకు చాలా కీలకమని, రెట్టించిన ఉత్సాహంతో పని చేయాలన్నారు. అడిషనల్ డీసీపీ(పరిపాలన) సీ రాజు, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు శేఖర్ బాబు, రజినీకాంత్, శ్రీధర్ రెడ్డి, సురేష్, స్పెషల్ యాక్షన్ టీంల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పోస్టల్ బ్యాలెట్‌ను సద్వినియోగం చేసుకోవాలి

కలెక్టరేట్, నవంబర్ 26: జిల్లాలోని ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్‌ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి పిలుపునిచ్చారు. కలెక్టరేట్ ఆడిటోరియంలో, కరీంనగర్ రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో కొనసాగుతున్న పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను ఆదివారం రాత్రి ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పోస్టల్ బ్యాలెట్‌ను విజయవంతం చేయాలన్నారు. అంతకు ముందు కలెక్టరేట్ ఆడిటోరియంలో కరీంనగర్, మానకొండూర్, చొప్పదండి, హుజురాబాద్ సెగ్మెంట్లతో పాటు రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ, ఇతర జిల్లాల కౌంటర్లను ఆమె పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారి కె.మహేశ్వర్, ఇంచార్జి సిఈవో పవన్‌కుమార్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సదానందం, తహసీల్దార్లు నవీన్, రమేశ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఓట్ల లెక్కింపు ఏర్పాట్ల పరిశీలన

కలెక్టరేట్, నవంబర్ 26: నగరంలోని ఎస్సారార్ కళాశాలలో అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు కోసం చేపట్టిన ఏర్పాట్లను జిల్లా ఎన్నికల అధికారి పమేలా సత్పతి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, లెక్కింపు రోజు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందుగానే ఏర్పాట్లను సమీక్షించుకోవాలని, ఏజంట్లకు, అధికారులకు లెక్కింపు కేంద్రంలోకి ప్రవేశించడానికి దారులు వేర్వేరుగా ఉండేలా చూసుకోవాలని సూచించారు.

## ఎన్నికల సంఘం ఆదేశాలు అమలు చేయాలి

కలెక్టరేట్, నవంబర్ 26: అసెంబ్లీ ఎన్నికల్లో ఎలక్షన్ కమిషన్ జారీ చేసిన ఆదేశాల అమలులో అధికారులు కఠినంగా వ్యవహరించాలని ప్రత్యేక ఎన్నికల పరిశీలకుడు బీఆర్ బాలకృష్ణ సూచించారు. ఆదివారం కరీంనగర్ సర్క్యూట్ రెస్ట్ హౌస్‌లో నాలుగు అసెంబ్లీ సెగ్మెంట్లలో చేపట్టిన ఎన్నికల ఏర్పాట్లపై జిల్లాకు వచ్చిన ప్రత్యేక ఎన్నికల వ్యయ పరిశీలకుడు బాలకృష్ణ, జనరల్ స్పెషల్ ఎలక్షన్ అబ్జర్వర్ అజయ్ వీ నాయక్, స్పెషల్ పోలీస్ ఎలక్షన్ అబ్జర్వర్ దీపక్ మిశ్రా, జిల్లా ఎన్నికల అధికారి, సీపీ, రిటర్నింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు జిల్లా ఎన్నికల పరిశీలకులకు, ఎన్నికల అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో కేంద్ర ఎన్నికల జిల్లా పోలీస్ అబ్జర్వర్ సతీశ్ గణేశ్, జనరల్ అబ్జర్వర్లు డా. సీఆర్ ప్రసన్న, ఎంఆర్ రవికుమార్, వ్యయ పరిశీలకులు శివ్‌శంకర్, చిట్టే యోగేష్ సుగ్డే, జిల్లా ఎన్నికల అధికారి పమేలా సత్పతి, సీపీ అభిషేక్ మహంతి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## కేటీఆర్ సభకు తరలిన నాయకులు

గంగాధర, నవంబర్ 26: ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ చొప్పదండిలో ఏర్పాటు చేసిన రోడ్‌షోకు గంగాధర మండలంలోని వివిధ గ్రామాల నుంచి బీఆర్ఎస్ శ్రేణులు ద్విచక్ర వాహనాలపై ర్యాలీగా తరలివెళ్లారు. ఎంపీపీ శ్రీరాం మధుకర్, గంగాధర, కురిక్యాల సింగిల్ విండో చైర్మన్లు దూలం బాలాగౌడ్, వెలిచాల తిర్మల్‌రావు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మేచినేని నవీన్‌రావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సాగి మహిపాల్‌రావు, వైస్ ఎంపీపీ కంకణాల రాజ్‌గోపాల్‌రెడ్డి, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు మడ్లపెల్లి గంగాధర్, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు అట్ల రాజిరెడ్డి, ఉపసర్పంచులు ఫోరం మండలాధ్యక్షుడు నిమ్మనవేణి ప్రభాకర్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ఉసర్పంచులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 'గంగుల గెలుపు కోసం సైనికుల్లా పని చేయాలి'

కలెక్టరేట్, నవంబర్ 26: ఈ ఎన్నికల్లో గంగుల కమలాకర్ గెలుపు కోసం ఎంఐఎం శ్రేణులు సైనికుల్లా పని చేయాలని పార్టీ నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ పిలుపునిచ్చారు. నగరంలోని తన నివాసంలో ఆదివారం పార్టీ నగర శాఖ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, డివిజన్ అధ్యక్షులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.